# “నీ నామము పరిశుద్ధ పరచబడును గాక”

“నీ నామము పరిశుద్ధపరచబడును గాక” అని దేవునికి ప్రార్థించుడని యేసు మనకు బోధించారు (మత్తయి 6:9). నామానికి ఏదైనా ఉందా? “లేదు” అని అనేకమంది బల్లగుద్ది చెప్పారు. శిష్యుల ప్రార్థనలోని తొలి విన్నపాన్ని రద్దు చేస్తున్నారని వారు గుర్తించడం లేదు. నామం ముఖ్యం కాదనుకునేవారు, “నీ నామము పరిశుద్ధపరచబడును గాక” అని ఆత్మతోను గ్రహింపుతోను ప్రార్థించలేరు (మత్తయి 6:9). పేరు సంబంధం లేనిదైతే, తండ్రియొక్క నామం పరిశుద్ధపరచబడిందో లేక అపవిత్రపరచబడిందో నిజంగా ముఖ్యం కాదన్న మాటే.

“పేరులో ఏముంది? గులాబి పుష్పాన్ని ఏ పేరుతో పిలిచినా అదే సువాసన కొడుతుంది”[1] అని విలియం షేక్స్పియర్ అన్న మాటను అనేకులు ప్రస్తావిస్తారు. ఒకడు బైబిలును విడిచి, మతంలో ఏది మేలైనదో రుజువు చేయడానికి షేక్స్పియర్ వంక తిరిగినప్పుడు, తన స్థానం బైబిల్లో లేదని అతడు అంగీకరిస్తున్నాడు. రోజా పుష్పంనుండి ఒక పేరెంతో మరొక పేరు కూడా అంతేననే సాధారణీకరణం చేసినప్పుడు, బయల్జెబూలు పేరెంతో తండ్రి పేరు కూడా అంతేనని తార్కికంగా వస్తుంది. మత సంబంధమైన సత్యాలను స్థాపించడానికి గాను వృక్ష శాస్త్రాన్ని ఆంగ్ల సాహిత్యాన్ని వదలి బైబిలు దగ్గరకు వద్దాం. శిష్యుల ప్రార్థనలో మనం యింకా తిరుగులాడుతుండగా, పేరు ప్రాముఖ్యమైనదనే విషయాన్ని మనం చూద్దాం. ప్రభువైన యేసు అలా నేర్పించాడు, తన శిష్యులు అలా ఆలోచించాలని ఆయన కోరాడు. వారు ప్రార్థించేటప్పుడు దేవుని నామము యొక్క ప్రాధాన్యతను వారు గ్రహించాలని ఆయన కోరుకున్నాడు.

## పవిత్రమైన నామము

సర్వశక్తుని నామము తేలికగా ఉచ్చరింపకూడదు. దేవదూతలవలననేమి నరులవలన నేమి దేవుని నామము అత్యధికమైన గౌరవంతో నిలిపి నీ అంతరంగలోనుండి వారు దాన్ని వాంఛించాలని ప్రభువైన యేసు కోరాడు. ఆయన నామము పరిశుద్ధపరచబడి నప్పుడు, అది ఒక ప్రత్యేకమైన స్థానంలో, ఎత్తుగా హెచ్చింపబడినదై, సాధారణమైన ఏ పనికి ఉపయోగింపబడకుండా ఉంటుంది. “పరిశుద్ధపరచబడును గాక” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం “భూమి” మరియు “కాదు” అనే రెండు తలంపులతో కూడిందని Adam Clarke సూచించాడు; తండ్రియొక్క నామం “భూ సంబంధమైనది కాదు,” గనుక ఆయన పాద పీఠం వద్దకు ఈడ్చుకొని రాకూడదు.

## "అల్లెలూయా!"

బహు జన్య శబ్దమువంటిది, విస్తార జల ప్రవాహపు ధ్వనివంటిదియు, గొప్ప ఉరుముల శబ్దము వంటిదియునైన ఆశ్చర్యార్థము యోహానుకు బయలుపరచబడింది. "అల్లెలూయ!" పాట దేవదూతలు పాడడం అతడు వినడానికి నోచుకున్నాడు (ప్రకటన 19:1, 3, 4, 6).

నేను ఆలోచింపగలిగినంత మట్టుకు ఆ గొప్ప పదము ఆనంద ప్రవాహం యొక్క ఉద్వేగపు అరుపు కాదు. అక్షరార్థంగా, "యెహోవాను స్తుతించుడి!" అనే ఆజ్ఞయది. ప్రకటన 19లో గ్రీకు రూపంలో (*hallelouia*) నాల్గు సార్లు ఈ పదం వస్తుంది, కాని దీనికి మూలం హెబ్రీ. రెండు పదాలతో, *halal* మరియు *Jah,* అది రూపింపబడింది, దానికి "యెహోవాను స్తుతించుడి" అని భావం. కీర్తన. 111:1: "యెహోవాను స్తుతించుడి!" అనేదాన్ని గమనించు. American Standard Version నా వద్దనున్న ప్రతిలో ఫుట్ నోట్ యిలా అంటుంది, "Heb. అల్లెలూయ" గనుక, ఈ గొప్ప పదాన్ని నీవు గ్రహింపుతో పాడినప్పుడు, ఆయన నామమును ప్రచురించుతూ దేవుని నామానికి భయభక్తిని కనుపరచుతున్నావన్న మాట.

## ఆ నామాన్ని అవమానపరచుట

దేవుని నామాన్ని అవమానపరచ వద్దని మోషే మరల మరల చెప్పాడు (లేవీ. 18:21; 19:12; 20:3; 21:6; 22:2). ఆ నామాన్ని దూషించినందుకు తప్పుగా ప్రయోగించినందుకు బంధించి చెరసాల పాలుచేసిన కాలం లేకపోలేదు. అతడు "పాళెము వెలుపలికి" తీసికొనిపోబడినప్పుడు (లేవీ. 24:11–14), ఆ దేవదూషణ వినిన ప్రతి ఒక్కడు రావాలి, మరియు ప్రతి సాక్షియు అతనిని సమీపించి అతని తలపై చేతులుంచి అతడు చెప్పినదానికి సాక్ష్యము పలికారు. తరువాత రాళ్లతో కొట్టడం ఆరంభమౌతుంది.

## ఆ నామాన్ని ఉచ్చరించడం

తన నామాన్ని దూషించువారి విషయంలో దేవుడు కఠినంగా ఉన్నా – తన నామాన్ని వ్యర్థముగా నుచ్చరింప కూడదని రాతి పలకమీద వ్రాసినా (నిర్గమ. 20:7) – మనిషి పెదవుల మీద అది ఉచ్చరింప కూడనంత పవిత్రమైనదిగా ఆయన దానినుద్దేశింపలేదు. అలాటి మూఢ నమ్మకం యూదుల మధ్య పెంపొంది నేటివరకును నిలిచియుంది.

తన నామాన్ని దూషించువాడు రాళ్లతో కొట్టబడాలని దేవుడు ఆజ్ఞాపించినందున (లేవీ. 24:16), మరియు మూడవ ఆజ్ఞ అపార్థం చేయబడినందునను దేవుని నామము ఉచ్చరింపరానిది, మాటలలో ప్రయోగింపబడకూడని, మానవ పెదవులమీద పలుకబడ కూడనిదని రబ్బీలు బోధించారు. ఆయన నామాన్ని దూషింపవద్దనేదే దేవుని ఆజ్ఞ గాని, అది ఉచ్చరింపకూడదనేది దేవుని ఆజ్ఞ కాదు. ఆ నామము ఉచ్చరింపకూడనిదై ఉన్నట్టయితే, సజ్జనుల సమూహాలు ఎందరో ఆ నామాన్ని ఉపయోగించారు: పాత

నిబంధనలో రమారమి 6, 873 సార్లు[2] ఉన్నాయి.

King James Version కీర్తన. 68:4లో హెబ్రీ పదం యొక్క సంక్షిప్త రూపం చేర్చబడింది: "JAH అనే తన నామముచేత మేఘవాహనమెక్కి పయనించే ఆయన సన్నిధిని హర్షించుడి." ఆయన సంక్షిప్తంగా ఉపయోగించడంలో అది ఉచ్చరింప కూడనిది అని కాదు; కాని, ఆ నామం ఎక్కువగా వినియోగింపబడినట్టు అది సూచిస్తుంది. ఇశ్రాయేలు ప్రజలు దేవునికి సన్నిహితంగా ఉన్నట్టు తలంచినవారు ఎన్నడు అనాలోచనగా కాదు గాని ధారాళంగాను ఎరుకైనట్టుగాను ఉపయోగించారు.

## ఆ నామమునకు "భయపడు"

బైబిల్లో "రెవరెండ్" అనే పదం కీర్తన. 111:9లో కన్పిస్తుంది, మరియు అది యిక్కడ దేవునికే వర్తిస్తుంది[3] అని ఉద్దేశ రాహిత్యంగా ఉపయోగించబడింది. వాస్తవానికి, యిక్కడ "రెవరెండ్" తర్జుమా చేయబడిన (హెబ్రీ. *yare'*, "*awesome*" అని NASBలో ఉంది). పాత నిబంధనలో మూడు వందలకంటె ఎక్కువ సార్లు కన్పిస్తుంది. *Yare'* అనే హెబ్రీ మాటకు "భయపడుట," లేక "గౌరవించుట" అని అర్థం. లోతు ఒకానొక పట్టణంలో నివసించడానికి భయపడ్డాడు (*yare'*; ఆది. 19:30). పైగా, "మీలో ప్రతివాడును తన తల్లికి తండ్రికి భయపడవలెను" (*yare'*) అని మోషే ఆజ్ఞాపించాడు (లేవీ. 19:3). ఇశ్రాయేలీయులు మోషేను, యెహోషువను, దేవుని (*yare'*) గౌరవించారు (యెహోషువ 4:14; లేవీ. 19:14). కీర్తన. 111:9లోని గొప్ప మూల వాక్యం దేవుని నామాన్ని ఘనపరచేదిగా ఉంది. ఆ నామము మర్యాదకు, దైవికమైన భయానికి, భక్తికి తగినదైయుంది. ద్వితీయో. 28:58లో అదే పదం (*yare'*) రెండు సార్లు ఉపయోగింప బడింది: "... నీ దేవుడైన యెహోవా అను ఆ మహిమగల భీకరమైన నామమునకు భయపడనియెడల ..."

గాఢమైన భయభక్తి, పరిశుద్ధమైన భయము యెహోవా సీనాయి కొండమీదికి దిగివచ్చినప్పుడు ఆయన నామమునకు మోషేవలన "ప్రకటింపబడింది": "యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపా సత్యములుగల దేవుడైన యెహోవా ..." (నిర్గమ. 34:6).

అప్పుడు దేవుడు రమ్యమైనది, లోక ప్రసిద్ధిగాంచిన ఈ యాజక ఆశీర్వాదమును నియమించాడు.

> యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక;
> యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించును గాక;
> యెహోవా నీ మీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగ జేయును గాక (సంఖ్యా. 6:24-26).

ఆ దీవెనకరమైన మాటలలో ఆయన నామాన్ని ముమ్మారు తటాలున మహోన్నతుడు నిలుపలేదు, ఎందుకంటే ఆయన యిలా వివరణ నిచ్చాడు: "అట్లు వారు ఇశ్రాయేలీయుల

మీద నా నామమును ఉచ్చరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను" (సంఖ్యా. 6:26).

ఇరువైపుల మెరయుచుండు కెరూబులతో కూడియున్న రమ్యమైన బంగారు మందసము, దేవుడు తన ప్రజలను కలిసికొను స్థలమైయుంది (నిర్గమ. 25:22). ఒక చోటునుండి మరియొక చోటునకు తరలించేటప్పుడు ఆ మందసాన్ని చూడడానికి గాని ముట్టడానికిగాని వీలులేదు (సంఖ్యా. 4:5, 6). అధికారం పొందనివారు "ఎవరైనా ఒక క్షణం దానివైపు చూచినా" చావవలసిందే (సంఖ్యా. 4:20). భూమిమీద– అతి పరిశుద్ధ స్థలమున అది పెట్టబడియుంటుంది (నిర్గమ. 26:33; 40:21). తగినట్టుగా, "కెరూబుల మధ్య నివసించు సైన్యములకధిపతియగు యెహోవా అను తన నామము పెట్టబడిన దేవుని మందసమది" (2 సమూ. 6:2).

## నామము యొక్క శక్తి

నమ్మకస్థుడైన ప్రతి యూదుని హృదయంలో దేవుని నామము యొక్క శక్తి ఎరుకై యుంటుంది. సైన్యములకధిపతియగు యెహోవా నామమున గొల్యాతుకు వ్యతిరేకంగా యువకుడైన దావీదు నిలబడడానికి జంకలేదు (1 సమూ. 17:45). అదే యువకుడు తరువాత ఇశ్రాయేలుయొక్క "మధుర గాయకుడయ్యాడు," ప్రతి యూదుని హెచ్చరించ డానికి అతడు ప్రేరేపింపబడ్డాడు:

> యెహోవాను స్తుతించుడి!
> యెహోవా సేవకులారా, ఆయనను స్తుతించుడి.
> యెహోవా నామమును స్తుతించుడి.
> ఇది మొదలుకొని యెల్లకాలము
> యెహోవా నామము సన్నుతింపబడును గాక.
> సూర్యోదయము మొదలుకొని సూర్యాస్తమయమువరకు
> యెహోవా నామము స్తుతి నొందదగినది (కీర్తన. 113:1–3).

## ప్రార్థించుట

దావీదు కాలంలో దేవుని నామము సంపూర్ణ విజయంగాను, ఆశీర్వాదకరంగాను ఉంది, మరియు ఎలా ప్రార్థించాలో ప్రభువైన యేసు తన శిష్యులకు నేర్పినప్పుడు సహితం అలాగే ఉంది. నేడు దేవుని నామమున చేయబడు ప్రార్థన పై కప్పును దాటి యింకా ఎత్తుకు వెళ్లదు. దేవుని నామమున నీవు దేవుని చేరడానికి వీలుపడదు! తండ్రియొక్క సొంతమైన ఏర్పాటును బట్టి, దేవునికిని నరునికిని మధ్యవర్తి ఒకడున్నాడు (1 తిమోతి 2:5). తన సొంత అభీష్టమును బట్టి, సర్వ జ్ఞానముగల తండ్రి సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చుకోవాలని ఉద్దేశించాడు (ఎఫెసీ. 1:10). దేవ – మానవుని స్థితి ఎంత ప్రాముఖ్యమైనదో దానికి ఉలికిపడునట్లు చేసే ప్రతిపాదనలో ఆయన యిలా అన్నాడు: "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప

యెవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6; నొక్కి పలికింది నాది). శోధింప శక్యము కాని తన చిత్త ప్రకారము, దేవుడు క్రీస్తుకు వెలుపలనున్న ఎవనిని రక్షింపడు. దావీదు వేరు చిగురును సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునైయుండి అల్ఫాయు ఓమెగయు, మొదటివాడను కడపటివాడను, ఆదియు అంతమునై యున్నవాడు ప్రభువైన యేసు (ప్రకటన 22:13, 16). ఆయన మూలకు తలరాయి. "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ. 4:12).

ఏదియెలాగున్నా, ఆలాటి స్థానాన్ని క్రీస్తు ఎల్లవేళలా ఆక్రమించుకొని యుండలేదు. ఆయన మరణ విజేతయైన తరువాత వచ్చిన పెంతెకొస్తు దినానికి ముందు, రక్షణ ఆయన నామములో కాదు గదా, ప్రార్థన కూడా ఆయన నామంలో కాదు. "ఇదివరకు మీరేమియు నా పేరట అడుగలేదు" (యోహాను 16:24). అలాగున, ఎలా ప్రార్థించాలో ఆయన తన శిష్యులకు నేర్పినప్పుడు, తన నామములో ప్రార్థించుడని ఆయన వారితో చెప్పలేదు. ఆ సమయములో ఆలాటి ఆజ్ఞ తగనిదైయుండేదే. అందువలననే మత్తయి 6:9-13లోని శిష్యుల ప్రార్థన నేడు చెల్లనిదై యుంటుంది. ఆ ప్రార్థన - యివ్వబడిన తరువాత మానవ చరిత్రలో అతి గొప్ప సంభవం ప్రదర్శింపబడింది. పరలోకమందును భూమిమీదను ఉన్న పరిపాలన మార్చబడింది. మృతులలోనుండి లేపి, దేవుడు ప్రభువైన యేసును తన కుడిపార్శ్వమునకు హెచ్చించాడు. ఆయనకు అన్ని నామములకంటె పై నామమును అనుగ్రహించడం మాత్రమే గాక, సమస్తమైన ఆధిపత్యము, అధికారము, బలమును కూడా దేవుడు ఆయన పాదముల క్రింద ఉంచాడు. దేవదూతలును నరులును ఆయనకు నమస్కరించేలా చేయబడ్డారు (ఎఫెసీ. 1:20-23; హెబ్రీ. 1:6).

నీవు, నేను నేడు ప్రార్థించేటప్పుడు, "ఉన్నవాడనైయున్నాను" (I AM WHO I AM) అనే ఆయన నామాన్ని పరిశుద్ధరపచబడడమే గాక (నిర్గమ. 3:14), తన జనతైక కుమారుని యొక్క నామాన్ని సహితం మహిమపరచాలి. సమస్తము ఎవరి చేతికి అప్పగింపబడిందో ఆ దేవుని కుమారుని ఘనపరచకుండ తండ్రిని మనం ఘనపరచలేం (మత్తయి 11:27; యోహాను 5:23). "వధింపబడిన గొర్రెపిల్ల, శక్తియు ఐశ్వర్యమును జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొంద నర్హుడని గొప్ప స్వరముతో" పరలోకపు దేవదూతలు సహితం చెప్పుతున్నారు (ప్రకటన 5:12).

సమస్త జనముల మధ్య, మారుమనస్సు పాపక్షమాపణయు ఆయన నామమున ప్రకటింపబడాలని ఘనుడైన దేవుడు నియమించాడు (లూకా 24:46, 47). పెంతెకొస్తు దినాన యెరూషలేములో పరలోకమునుండి పరిశుద్ధాత్మ అపొస్తలులమీదికి దిగి వచ్చాడు, సజీవుడగు దేవుని సంఘము యొక్క జన్మ దినమును, జన్మ స్థానమును అదే. ఆ దినమున, మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు "యేసుక్రీస్తు నామమున" బాప్తిస్మము పొందవలసిందిగా ఆజ్ఞాపింపబడ్డాడు (అపొ. 2:38). ఆ దినమునుండి, శిష్యుల ప్రార్థన యిక ఎన్నడును ప్రార్థింప వీలుపడదు. ఆనాటినుండి, ప్రతి ప్రార్థనయు ప్రభువైన యేసు నామముననే సమర్పింపబడాలి (కొలస్సీ. 3:17); క్రైస్తవ జీవితానికి

సంబంధించి మాటచేతగాని క్రియచేతగాని ఏమి చేసినను అది ప్రభువైన యేసు నామముననే జరుగుతూ ఉండాలి. అన్ని నామములకు పైనామాన్ని ప్రతివాని నాలుక ఒప్పుకోవాలి అనేది దేవుని చిత్తమై ఉంది (ఫిలిప్పీ. 2:9). అది తండ్రియొక్క నామాన్ని ఏ విధంగాను తగ్గించునదై యుండదు; దానికి ప్రతిగా, "కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు" అని దేవుడే నియమించాడు లేక శాసించాడు (యోహాను 5:23). నిజంగా, ప్రభువైన యేసు నామమున నీవు పరిశుద్ధపరచినప్పుడు, దేవుని నామము పరిశుద్ధపరచబడుతుంది.

సూచనలు

[1]Shakespeare, *Romeo and Juliet*, act 2, scene 2. [2]William Gesenius, *A Hebrew and English Lexicon of the Old Testament*, trans. Edward Robinson, ed. Francis Brown, S. R. Driver, and Charles A. Briggs (Oxford: Clarendon Press, 1957), 217. [3]"Reverend" అని ఏ మనుష్యుడు పిలువబడకూడదనడానికి రుజువుగా ఈ లేఖన భాగం తరచుగా అపార్థం చేయబడుతుంది. కీర్తన. 111:9 యొక్క ఉపదేశము అది కాకపోయినా, సువార్తికులు "Reverend" లేక "Right Reverend" లేక "Worshipful Sir" లేక "Most Worshipful Sir" లేక "The Very Right Reverend" లేక "Father" లేక మరి యింకా ఏ విధమైన మత సంబంధపు బిరుదు ఉపయోగించుకొనకూడదు. కొన్ని సార్లు "brother" అనేది కూడా బిరుదుగానే ఉపయోగింపబడుతుంది. మతపరమైన బిరుదులన్నింటిని మన ప్రభువు ఖడించారు: "మీరైతే బోధకులని పిలువబడవద్దు, ఒక్కడే మీ బోధకుడు, మీరందరు సహోదరులు మరియు భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరు పెట్టవద్దు. ఒక్కడే మీ తండ్రి; ఆయన పరలోకమందున్నాడు. మరియు మీరు గురువులని పిలువబడవద్దు; క్రీస్తు ఒక్కడే మీ గురువు" (మత్తయి 23:8–10).